క్లుప్తంగా

నేడు అనుబంధ సంఘాల సమావేశం

- హాజరుకానున్న విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: స్థానిక బళ్లారి బైపాస్‌లోని దేవాంగ కల్యాణమండపంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అనుంధ సంఘాల సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ నియోజకవర్గ కార్యాలయ ప్రతినిధులు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షతన ఉదయం 10 గంటలకు ప్రారంభయ్యే సమావేశానికి ఐదు మండలాలకు చెందిన మండల కన్వీనర్లు, కార్యవర్గ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తప్పకుండా హాజరు కావాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, పార్టీ బలోపేతం తదితర విషయాలపై చర్చించనున్నట్లు వారు తెలిపారు.

దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట



అలంకరణలో అమ్మవారు

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని గోళ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ ఆలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు హోమం చేపట్టారు. భక్తులు అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఆభరణాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి



ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్, నాయకులు

ఉరవకొండ: పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ లలితమ్మ తెలిపారు. ఆదివారం స్థానిక లక్ష్మీ నృసింహ స్వామి కాలనీలో మసీదు వెనుక రూ.1.20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బోర్‌వెల్ సిస్టం ట్యాంకు ఏర్పాటుకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి సర్పంచ్ భూమిపూజ చేశారు. ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటికే 100 సిస్టం ట్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, వార్డు సభ్యుడు ముష్కిన్‌సాబ్, నాయకులు జోగిభీమా, హనుమంతు, జిలాన్, శర్మాస్, డీలర్ శర్మాస్, మెయినుద్దీన్, రామకృష్ణ, ఆరెరాజ, తాజు, సాదిక్‌లు పాల్గొన్నారు.

ఎస్‌ఐల బాధ్యతల స్వీకరణ



కంబదూరు ఎస్‌ఐ యువరాజు



బొమ్మనహాళ్ ఎస్‌ఐ ఆంజనేయులు

కంబదూరు: ఎస్‌ఐ యువరాజు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న ఎస్‌ఐ బదిలీ కావడంతో కళ్యాణదుర్గం పట్టణ ఎస్‌ఐగా పనిచేస్తున్న యువరాజును పోలీసు ఉన్నతాధికారులు కంబదూరుకు బదిలీ చేశారు. నూతన ఎస్‌ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

బొమ్మనహాళ్: ఎస్‌ఐ పి.వై ఆంజినేయులు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాప్తాడు మండలం నుంచి బొమ్మనహాళ్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రత పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్‌ఐ శివ బెళుగుప్పకు బదిలీ అయిన విషయం తెలిసిందే.

విద్యతోనే సమాజాభివృద్ధి



విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం: విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని విశిష్ట సేవా అవార్డు గ్రహీత ఉపాధ్యాయుడు బద్దేనాయక్ అన్నారు. పట్టణంలోని స్థానిక గిరిజన గురుకుల పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు ఇంగ్లిష్ బేసిక్ నైపుణ్యం పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలన్నారు. ఇంగ్లిష్ బేసిక్స్‌కు సంబంధించి సుమారు 120 మంది విద్యార్థులకు రూ.11 వేలు విలువ చేసే పుస్తకాలను అందజేశారు. త్వరలోనే సామాజిక సేవా ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు.

పేదలకు వరం.. 'ఉజ్వల' పథకం

- ఉచిత గ్యాస్ పంపిణీకి అనూహ్య స్పందన
- జనవరి 14 వరకు అవకాశం

డివిజన్‌లో గ్యాస్ ఏజెన్సీలు, కనెక్షన్ల వివరాలిలా..	
గ్యాస్ ఏజెన్సీలు	12
దీపం	89,084
పీఎమ్‌యూవై	7070
సీఎస్‌ఆర్	15051
జనరల్	69,128
కమర్షియల్	1249
మొత్తం	1,81,582



రాయదుర్గం: 'ఉజ్వల' గ్యాస్ పథకం పేదలకు వరంగా మారింది. అర్హత కలిగిన వారందరికీ ఉచితంగా వంటగ్యాస్ కనెక్షన్ల పంపిణీ ప్రక్రియ సజావుగా సాగుతోంది. పేదలు సద్వినియోగం చేసుకునే ఈ పథకానికి పెద్ద ఎత్తున రాయితీ లభించేలా కార్యాచరణ చేపట్టారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉజ్వల కమిటీ ఏర్పాటుకు రూపకల్పన చేశారు. కమిటీలో జిల్లా పౌరసరఫరాల అధికారి, ఆర్డీఓ, బీపీఎల్ కో–ఆర్డినేటర్, ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్ సేల్స్ ఆఫీసర్లను సభ్యులుగా నియమించారు. రేషన్‌కార్డు కలిగి ఉండి ఇప్పటిదాక గ్యాస్ కనెక్షన్ పొందని వారికి ఈ పథకం వర్తించేలా కార్యాచరణ చేపట్టారు.

పేదలకు వరం..

డివిజన్‌లోని రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో వివిధ రకాల గ్యాస్ ఏజెన్సీలు 12 ఉన్నాయి. వాటి పరిధిలో ఇప్పటికే దీపం–89,084, పీఎమ్‌యూవై–7,070, సీఎస్‌ఆర్– 15,051, జనరల్– 69,128, కమర్షియల్– 1249 మొత్తం 1,81,582 కనెక్షన్లు వినియోగంలో ఉన్నాయి. తాజాగా ఇటీవల 2,750 కొత్త రేషన్‌కార్డులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఆ కార్డుదారులంతా ఉజ్వల పథకానికి అర్హులు. ఈ క్రమంలో ఇప్పటికే సుమారు 2 వేల మందికి పైగా వంట గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసి ఉంటారు.

కమిటీ కీలకం

ఉజ్వల యోజన పథకం ద్వారా అర్హుల ఎంపికలో కమిటీ చైర్మన్, సభ్యులే కీలకం. దరఖాస్తు వారి పరిధిలో పరిశీలన చేపట్టాకే కనెక్షన్ జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ పథకం ద్వారా కనెక్షన్ పొందిన పేదలకు సిలిండర్ ధరలో రూ.300 లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాలో రాయితీ సొమ్ము జమచేస్తారు. గ్యాస్ సిలిండర్‌తో పాటు స్టౌ, రెగ్యులేటర్, పైప్ ఉచితంగా అందిస్తారు.

దరఖాస్తు విధానం ఇలా..

అర్హత కలిగిన వారు గ్యాస్ ఏజెన్సీ కార్యలయాల్లో సంప్రదించాలి. ఆధార్, రేషన్‌కార్డుతో దరఖాస్తు సమర్పించాలి. ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించాలి. బ్యాంకు ఖాతాతో పాటు కుల ధ్రువీకరణ పత్రాలు జత చేయాలి. గతంలో రేషన్‌కార్డులో ఉన్న సభ్యుల పేరుతో గ్యాస్ కనెక్షన్ ఉండకూడదు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి



అర్హత ఉన్నవారంతా ఉజ్వల యోజన పథకంలో వంట గ్యాస్ కనెక్షన్‌కు దరఖాస్తు చేసుకోవాలి. కొత్తగా రేషన్‌కార్డులు పొందిన వారికి ఇది మంచి అవకాశం. డివిజన్‌లో 2,750 మందికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేసింది. వారంతా ఈ పథకాన్ని ఉచితంగా సద్వినియోగం చేసుకోవచ్చు. ఆయా గ్యాస్ ఏజెన్సీలకు వచ్చిన దరఖాస్తులను జిల్లాస్థాయి ఉజ్వల కమిటీ ఆమోదించి, కనెక్షన్ జారీ చేస్తారు. పేదలు ఈ పథకాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలి. దరఖాస్తు చేసుకోవడానికి జనవరి 14 వరకూ గడువు ఉంది.

– రాణిసుష్మిత, ఆర్డీఓ, కళ్యాణదుర్గం

కనకదాస జీవితం ఆదర్శప్రాయం



కనకదాస విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న కురుబ సంఘం నాయకులు



యర్రగుంటలో కనకదాస చిత్రపటం ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్: భక్త కనకదాస జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కురుబ సంఘం అధ్యక్షుడు పరమేశ్వర అన్నారు. ఆదివారం మండలంలోని నేమకల్లులో కనకదాస జయంతి వేడుకలు నిర్వహించారు. కురుబ సంఘం నాయకుల ఆధ్వర్యంలో తెల్లవారుజామున గంగా జలాన్ని 101 కలశాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి కనకదాస విగ్రహానికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనకదాస జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం భక్తిగీతాలు ఆలపిస్తూ కనకదాస చిత్రపటాన్ని డ్రమ్స్, డీజీల నడుమ ఊరేగించారు.

కణేకల్లు: మండలంలోని యర్రగుంట, కణేకల్లులో ఆదివారం కనకదాస జయంతి వేడుకలను కురుబలు ఘనంగా నిర్వహించారు. యర్రగుంటలో జరిగిన వేడుకల్లో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి, వైఎస్సార్‌సీపీ నాయకురాలు వైజాగ్ రిబ్కా, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంత్రకాయల వన్నూరప్ప, మాజీ సర్పంచు భీమప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు అశోక్, ఈరన్న, దొరప్ప పాల్గొన్నారు.

ఘనంగా సుగులమ్మదేవి విగ్రహ ప్రతిష్ట

రాయదుర్గం(డి హీరేహాళ్): డి హీరేహాళ్ మండలంలోని హెచ్.సిద్దాపురం లో సుగులమ్మదేవి ఆలయం, అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, కలశ స్థాపన, నాగుల శిల్పి, బొడ్డురాయి ఏర్పాటు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం వేకువజాము నుంచే ఆలయం వద్ద ప్రత్యేక హోమాలు, అభిషేకాలు చేపట్టారు. ఎంపీపీ ఎం.పవిత్ర, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, సర్పంచ్ రుద్రేష్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వ విప్ దంపతులు కాపు రామచంద్రారెడ్డి, కాపు భారతి హాజరయ్యారు. దగ్గరుండి ప్రతిష్టాపన కార్యక్రమాలను పూర్తిచేయించారు. అనంతరం అమ్మవారి శిల్పి విశ్వనాథ్‌స్వామిజీని గ్రామస్తుల సమక్షంలో విప్ దంపతులు సన్మానించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణం, అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు తన వంతుగా రూ.4.01 లక్షలు అందించడం గర్వంగా ఉందన్నారు. ఇలా నియోజకవర్గం లో ఎన్నో ఆలయాలకు విరాళాలు అందించానని గుర్తుచేశారు. కార్యక్రమంలో సిద్దాపురం గ్రామస్తులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

అంధత్వ నివారణ కోసమే కంటి వైద్య శిబిరాలు

రాయదుర్గంటౌన్: నియోజకవర్గంలోని పేద ప్రజలు కంటి సంబంధిత వ్యాధులతో బాధపడకుండా ఉండాలని, అంధత్వ నివారణే లక్ష్యంగా ఉచితంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి అన్నారు. ఆదివారం పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ప్రభుత్వ విప్, బ్రాహ్మణి సోషల్ వెల్ఫేర్, రూరల్ డెవలప్‌మెంట్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో శంకర కంటి ఆస్పత్రి (బెంగళూరు) సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శంకర కంటి ఆస్పత్రి వైద్యురాలు మోనాలి, మేనేజర్ శివప్రకాష్ ఆధ్వర్యంలో 117 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 66 మందిని కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపికచేశారు. శిబిరానికి విప్ కాపు దంపతులు హాజరై ఆపరేషన్లకు వెళ్లే రోగులకు సలహాలు, సూచనలిచ్చారు. ప్రాణం ఉన్నంత కాలం ప్రజా సేవ చేస్తామన్నారు. తొలివిడతలో ఆపరేషన్లకు ఎంపికైన వారిలో 40 మందిని ఆదివారం ప్రత్యేక బస్సులో శంకర ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసయాదవ్, కౌన్సిలర్ ఫక్రుద్దీన్, వార్డు ఇన్‌చార్జ్‌లు బషీర్ అహ్మద్, గోల్డ్ ఇస్మాయిల్, వంశీ, వలంటీర్లు సునీల్, వంశీ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



ఆపరేషన్లకు ఎంపికైన వారితో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి రుద్రాభిషేకం



మూలవిరాట్‌కు క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు



కల్యాణోత్సవానికి మాజీ ఎమ్మెల్యే విశ్వను ఆహ్వానిస్తున్న దృశ్యం

ఉరవకొండ: పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మూలవిరాట్‌కు 108 లీటర్ల పాలతో శత రుద్రాభిషేకం నిర్వహించారు. అర్చకుడు దివాకర్‌శర్మ ఆధ్వర్యంలో స్వామికి నవగ్రహ పరస్పర రుద్ర స్వాహాకారం, మహామంగళ హారతి కార్యక్రమాలు చేపట్టారు.

నేడు కల్యాణోత్సవం..

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాల్లో కీలకమైన స్వామి కల్యాణోత్సవ వేడుకలు సోమవారం నిర్వహిస్తామని ఈఓ అంగడాల కృష్ణయ్య, ధర్మకర్త మండలి చైర్మన్ ఎంసీ కరిబసి తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వేడుకల్లో పాల్గొనాలన్నారు. కాగా కల్యాణోత్సవానికి రావాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డిని ఆదివారం ఈఓ కృష్ణయ్య, ధర్మకర్తమండలి చైర్మన్ ఎంసీ కరిబసి, సభ్యులు బండారు వేమన్న, శంకరయ్య ఆహ్వానించారు. ఈ మేరకు వారు అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో విశ్వేశ్వరరెడ్డికి ఆహ్వానపత్రిక అందించారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పథకాల అమలు

కణేకల్లు: 2024 ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే సంక్షేమ పథకాలన్నీ కొనసాగి ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని తుంబిగనూరు గ్రామంలో ఆదివారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఏర్పాటైన సభలో మాజీ ఎంపీపీ మాట్లాడారు. చంద్రబాబు పక్కా అవకాశవాదన్నారు. సీఎం పదవి కోసం ఆచరణసాధ్యం కానీ హామీలివ్వడం, ప్రజలను మోసం చేయడం ఆయనకు వెన్నతోపెట్టిన విద్యన్నారు. అలాంటి మోసగాడిని ఎవ్వరూ నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, సర్పంచు ఫణీంద్రగౌడ్, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, నాయకులు గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తుంబిగనూరులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

శెట్టూరు: వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల్లో పదవులు ఇచ్చినందుకు మండలంలోని అండవిగొల్లపల్లిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి ఉషశ్రీచరణ్ చిత్రపటాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. అడవిగొల్లపల్లికి చెందిన మండల లింగయ్యను పార్టీ ఎస్సీసెల్ విభాగం జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించగా గ్రామంలోని ఎస్సీలు, దళిత నాయకులతో కలసి మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ తిమ్మరాజమ్మ తదితరులు సీఎం, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అలాగే శెట్టూరులో క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడి ఎన్నికైన మిద్దె సుధాకర్‌కు దళిత నాయకులు, క్రైస్తవులు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు పోస్ట్ రామకృష్ణ, టైలర్ వన్నూరుస్వామి, బాబురావు, గౌరయ్య, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

ఘనంగా ముందస్తు క్రిస్మస్

కంబదూరు: మండల కేంద్రంలోని సీఆండ్‌ఐజీ మిషన్ చర్చిలో ఆదివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా కెతురారాణి హాజరై క్రీస్తు పుట్టుక గురించి భక్తులకు వివరించారు. పాపం నుంచి మనుషులను విముక్తి కలిగించడానికే క్రీస్తు జన్మించారన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ జేమ్స్, సంఘపెద్దలు పాల్గొన్నారు. అనంతరం సీఆండ్‌ఐజీ మిషన్ చర్చిలో ఇటీవల నిర్వహించిన బైబిల్ టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన వారికి పాస్టర్ జేమ్స్ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు దినకర్, జాన్‌శాస్త్రీ, ప్రభుదాసు, ఎస్.పాల్, విజయ్‌కుమార్, జకరయ్య, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



బోడిసానిపల్లిలో మాట్లాడుతున్న ఎస్‌ఐ నరేష్

వజ్రకరూరు: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ నరేష్ హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం మండలంలోని బోడిసాని పల్లి, బోడిసానిపల్లితండా తదితర గ్రామాల్లో ఎస్‌ఐ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ ప్రశాతంగా జీవించాలని సూచించారు. పిల్లలను బాగా చదివించుకుని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్న విషయాలకు క్షణికావేశానికి లోనై జీవితాలను పాడుచేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు పాల్గన్నారు.

పేలుడు వస్తువుల వేలం రేపు

గుమ్మఘట్ట: 92 రకాల పేలుడు వస్తువులను ఈ నెల 19న అనంతపురం సమీపంలోని కురుగుంట గ్రామంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ సునీత తెలిపారు. సీజ్ చేసిన పేలుడు వస్తువులను కోర్టు ఉత్తర్వుల మేరకు పోలీసుల సమక్షంలో వేలం నిర్వహిస్తారన్నారు. లైసెన్స్ ఉన్న వారు రూ.30 వేలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. మరిన్న వివరాలకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

శుభకార్యం

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పయ్యావుల సత్యన్న కుమార్తె పవిత్ర, లక్ష్మీనారాయణ వివాహ వేడుకకు ఆదివారం ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మండల కన్వీనర్ రామాంజనేయులు, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, వైస్ ఎంపీపీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి ఆర్‌వైఎస్‌ఎల్ క్రికెట్ టోర్నీ

బొమ్మనహాళ్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఈ నెల 21న రాయదుర్గం యూత్ స్పోర్ట్స్ లీగ్ (ఆర్‌వైఎస్‌ఎల్) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు ఆదివారం తెలిపారు. ముందుగా మండల స్థాయి పోటీలు నిర్వహించి, గెలుపొందిన క్రీడాకారులు నియోజకవర్గస్థాయిలో ఫైనల్ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 19లోపు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి జట్టు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. గోవిందవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. వివరాలకు చంద్రశేఖర్ (9494543284), తలారి రాజశేఖర్ (9618361818), సుధాకర్ (9052941180), పాటిల్ నాగరాజు (9494543010)ను సంప్రదించాలన్నారు.

గడ్డి విత్తనాలు సద్వినియోగం చేసుకోండి

కుందుర్పి: స్థానిక పశువైద్యశాలతో రైతులకు కావాల్సిన గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ వైద్యుడు ప్రసాద్ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కిలో గడ్డి విత్తనాలు రూ.22 ప్రకారం ఒక్కో రైతుకు 25 కిలోల వరకూ అందజేస్తామన్నారు. ఇప్పటికే 40 క్వింటాళ్ల గడ్డి విత్తనాలు రైతులకు అందించామన్నారు.

సర్వేతో భూ సమస్యలకు చెక్

కుందుర్పి: 'జగనన్న శాశ్వత భూ సర్వే' ద్వారా గ్రామాల్లో దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి జగనన్న ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, ఎంపీపీ కమలమ్మ అన్నారు. ఆదివారం మండలంలోని కెంచంపల్లిలో భూ సర్వే పూర్తయిన రైతులతో రెవెన్యూ అధికారులు నిర్వహించిన సమీక్షలో వారు మాట్లాడారు. భూసర్వే విధివిధానాలను వారు రైతులకు వివరించారు. డీటీ కుళ్లాయప్ప, సర్వేయర్ వీరాంజి, వీఆర్‌ఓ తమ్మప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక, కలప తరలిస్తే కేసులు

కుందుర్పి: అడవుల్లో ఉన్న ఇసుక, కలప అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కళ్యాణదుర్గం రేంజ్ ఆఫీసర్ రామ్‌సింగ్ హెచ్చరించారు. ఆదివారం ఆయన సిబ్బందితో కలసి జంబుగుంపల, కైరేవు, రమణేపల్లి గ్రామాల్లో అడవుల్లో ఇసుక తరలింపు, వేసవిలో అడవులకు నిప్పుపడకుండా చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. కర్ణాటక సరిహద్దున ఉన్న జంబుగుంపల అడవిలో కర్ణాటక వాసులు అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కేసులు పెడతామన్నారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ పరమేశ్వరప్ప, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

20న ద్విచక్ర వాహనాల వేలం

గుమ్మఘట్ట: వివిధ మద్యం కేసుల్లో పట్టుబడిన ఎనిమిది ద్విచక్ర వాహనాలను ఈ నెల 20న బహిరంగ వేలం వేయనున్నట్లు ఎస్‌ఐ సునీత ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సెబ్ పోలీసుల సమక్షంలో స్థానిక పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో వేలం నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు రూ.మూడు వేలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

ఘనంగా పెన్షనర్ల డే



సీనియర్ సిటిజన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం: స్థానిక పెన్షనర్ల భవనంలో ఆదివారం పెన్షనర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శివప్రసాద్, కార్యదర్శి తిప్పేస్వామి మాట్లాడారు. పెన్షనర్లకు రావాల్సిన వసతులను ప్రభుత్వం కల్పించాలని కోరారు. అనంతరం ఫర్ ది పీపుల్స్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డీఎస్ మూర్తి 25 మంది పెన్షనర్లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు పెన్షనర్లు సంఘం అభివృద్ధికి విరాళాలు ప్రకటించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మారెన్న, అంజినప్ప, నాగరాజు, ఫక్రుద్దీన్, వహాబ్‌ఖాన్, పాలనాయక్, డాక్టర్ రాయలు, ఎస్టీవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉరవకొండలో..



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యోగ సంఘం నేతలు

ఉరవకొండ: స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద ఉన్న విశ్రాంత ఉద్యోగ భవన్‌లో జాతీయ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు క్రిష్టప్ప అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఉరవకొండ సబ్ ట్రెజరీ ఆఫీసర్ నాగేంద్రబాబు, ఎస్‌బీఐ ఉరవకొండ బ్రాంచ్ మేనేజర్ రాజేష్ హాజరయ్యారు. సబ్ ట్రెజరీ ఆఫీసర్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు, ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ ఉరవకొండ విశ్రాంత ఉద్యోగుల యూనియన్ ఎంతో మందికి ఆదర్శంగా ఉందన్నారు. ఈ సందర్భంగా 70 సంవత్సరాలు పూర్తయిన విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఉరవకొండ విశ్రాంత ఉద్యోగుల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు వెంకటస్వామి, చెన్నారాయుడు, పోతప్ప, చౌడప్ప, కృష్ణమూర్తి, తమ్మన్న పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటి పరిధిలోని ముదిగల్లులో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆదివారం ముదిగల్లు గ్రామానికి చెందిన బీఎస్ఎన్ఎల్ డీఈ గోపాల్ రూ.55,000 విలువ చేసే గ్రానైట్‌ను విరాళంగా అందించారు. రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ అగ్రికల్చర్ కృష్ణమూర్తి, బీఎస్ఎన్ఎల్ అధికారులు, జీవీ కిశోర్, ఉమేష్ పాల్గొన్నారు.

ధర్నా విజయవంతం చేయండి

కళ్యాణదుర్గం రూరల్: ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఈ నెల 21న నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఆదివారం ఎమ్మార్పీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య కోరారు. పట్టణంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. జిల్లా కో కన్వీనర్ సాకే గురుమూర్తి, తాలూకా కన్వీనర్లు, ఐదు మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు అనుబంధ సంఘాల సమావేశం

- హాజరుకానున్న విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: స్థానిక బళ్లారి బైపాస్‌లోని దేవాంగ కల్యాణమండపంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అనుంధ సంఘాల సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ నియోజకవర్గ కార్యాలయ ప్రతినిధులు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షతన ఉదయం 10 గంటలకు ప్రారంభయ్యే సమావేశానికి ఐదు మండలాలకు చెందిన మండల కన్వీనర్లు, కార్యవర్గ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తప్పకుండా హాజరు కావాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, పార్టీ బలోపేతం తదితర విషయాలపై చర్చించనున్నట్లు వారు తెలిపారు.

దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట



అలంకరణలో అమ్మవారు

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని గోళ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ ఆలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు హోమం చేపట్టారు. భక్తులు అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఆభరణాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి



ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్, నాయకులు

ఉరవకొండ: పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ లలితమ్మ తెలిపారు. ఆదివారం స్థానిక లక్ష్మీ నృసింహ స్వామి కాలనీలో మసీదు వెనుక రూ.1.20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బోర్ వెల్ సిస్టం ట్యాంకు ఏర్పాటుకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి సర్పంచ్ భూమిపూజ చేశారు. ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటికే 100 సిస్టం ట్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, వార్డు సభ్యుడు ముష్కిన్‌సాబ్, నాయకులు జోగిభీమా, హనమంతు, జిలాన్, శర్మాస్, డీలర్ శర్మాస్, మెయినుద్దీన్, రామకృష్ణ, ఆరెరాజ, తాజు, సాదిక్‌లు పాల్గొన్నారు.

ఎస్‌ఐల బాధ్యతల స్వీకరణ



కంబదూరు ఎస్‌ఐ యువరాజు



బొమ్మనహాళ్ ఎస్‌ఐ ఆంజనేయులు

కంబదూరు: ఎస్‌ఐ యువరాజు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న ఎస్‌ఐ బదిలీ కావడంతో కళ్యాణదుర్గం పట్టణ ఎస్‌ఐగా పనిచేస్తున్న యువరాజును పోలీసు ఉన్నతాధికారులు కంబదూరుకు బదిలీ చేశారు. నూతన ఎస్‌ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

బొమ్మనహాళ్: ఎస్‌ఐ పి.వై ఆంజినేయులు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాప్తాడు మండలం నుంచి బొమ్మనహాళ్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రత పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్‌ఐ శివ బెళుగుప్పకు బదిలీ అయిన విషయం తెలిసిందే.

విద్యతోనే సమాజాభివృద్ధి



విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం: విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని విశిష్ట సేవా అవార్డు గ్రహీత ఉపాధ్యాయుడు బద్దేనాయక్ అన్నారు. పట్టణంలోని స్థానిక గిరిజన గురుకుల పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు ఇంగ్లిష్ బేసిక్ నైపుణ్యం పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలన్నారు. ఇంగ్లిష్ బేసిక్స్‌కు సంబంధించి సుమారు 120 మంది విద్యార్థులకు రూ.11 వేలు విలువ చేసే పుస్తకాలను అందజేశారు. త్వరలోనే సామాజిక సేవా ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు.

పేదలకు వరం.. 'ఉజ్వల' పథకం

- ఉచిత గ్యాస్ పంపిణీకి అనూహ్య స్పందన
- జనవరి 14 వరకు అవకాశం

డివిజన్‌లో గ్యాస్ ఏజెన్సీలు, కనెక్షన్ల వివరాలిలా..	
గ్యాస్ ఏజెన్సీలు	12
దీపం	89,084
పీఎమ్‌యూవై	7070
సీఎస్ఆర్	15051
జనరల్	69,128
కమర్షియల్	1249
మొత్తం	1,81,582



రాయదుర్గం: 'ఉజ్వల' గ్యాస్ పథకం పేదలకు వరంగా మారింది. అర్హత కలిగిన వారందరికీ ఉచితంగా వంటగ్యాస్ కనెక్షన్ల పంపిణీ ప్రక్రియ సజావుగా సాగుతోంది. పేదలు సద్వినియోగం చేసుకునే ఈ పథకానికి పెద్ద ఎత్తున రాయితీ లభించేలా కార్యచరణ చేపట్టారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉజ్వల కమిటీ ఏర్పాటుకు రూపకల్పన చేశారు. కమిటీలో జిల్లా పౌరసరఫరాల అధికారి, ఆర్డీఓ, బీపీఎల్ కో–ఆర్డినేటర్, ఐవోసీఎల్, హెచ్‌పీసీఎల్ సేల్స్ ఆఫీసర్లను సభ్యులుగా నియమించారు. రేషన్‌కార్డు కలిగి ఉండి ఇప్పటిదాక గ్యాస్ కనెక్షన్ పొందని వారికి ఈ పథకం వర్తించేలా కార్యచరణ చేపట్టారు.

పేదలకు వరం..

డివిజన్‌లోని రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో వివిధ రకాల గ్యాస్ ఏజెన్సీలు 12 ఉన్నాయి. వాటి పరిధిలో ఇప్పటికే దీపం–89,084, పీఎమ్‌యూవై–7,070, సీఎస్ఆర్– 15,051, జనరల్– 69,128, కమర్షియల్– 1249 మొత్తం 1,81,582 కనెక్షన్లు వినియోగంలో ఉన్నాయి. తాజాగా ఇటీవల 2,750 కొత్త రేషన్‌కార్డులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఆ కార్డుదారులంతా ఉజ్వల పథకానికి అర్హులు. ఈ క్రమంలో ఇప్పటికే సుమారు 2 వేల మందికి పైగా వంట గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసి ఉంటారు.

కమిటీ కీలకం

ఉజ్వల యోజన పథకం ద్వారా అర్హుల ఎంపికలో కమిటీ చైర్మన్, సభ్యులే కీలకం. దరఖాస్తు వారి పరిధిలో పరిశీలన చేపట్టాకే కనెక్షన్ జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ పథకం ద్వారా కనెక్షన్ పొందిన పేదలకు సిలిండర్ ధరలో రూ.300 లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాలో రాయితీ సొమ్ము జమచేస్తారు. గ్యాస్ సిలిండర్‌తో పాటు స్టౌ, రెగ్యులేటర్, పైప్ ఉచితంగా అందిస్తారు.

దరఖాస్తు విధానం ఇలా..

అర్హత కలిగిన వారు గ్యాస్ ఏజెన్సీ కార్యలయాల్లో సంప్రదించాలి. ఆధార్, రేషన్‌కార్డుతో దరఖాస్తు సమర్పించాలి. ఈ–కేవైసీ తప్పనిసరిగా చేయించాలి. బ్యాంకు ఖాతాతో పాటు కుల ధ్రువీకరణ పత్రాలు జత చేయాలి. గతంలో రేషన్‌కార్డులో ఉన్న సభ్యుల పేరుతో గ్యాస్ కనెక్షన్ ఉండకూడదు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి



అర్హత ఉన్నవారంతా ఉజ్వల యోజన పథకంలో వంట గ్యాస్ కనెక్షన్‌కు దరఖాస్తు చేసుకోవాలి. కొత్తగా రేషన్‌కార్డులు పొందిన వారికి ఇది మంచి అవకాశం. డివిజన్‌లో 2,750 మందికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేసింది. వారంతా ఈ పథకాన్ని ఉచితంగా సద్వినియోగం చేసుకోవచ్చు. ఆయా గ్యాస్ ఏజెన్సీలకు వచ్చిన దరఖాస్తులను జిల్లాస్థాయి ఉజ్వల కమిటీ ఆమోదించి, కనెక్షన్ జారీ చేస్తారు. పేదలు ఈ పథకాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలి. దరఖాస్తు చేసుకోవడానికి జనవరి 14 వరకూ గడువు ఉంది.

– రాణిసుష్మిత, ఆర్డీఓ, కళ్యాణదుర్గం

కనకదాస జీవితం ఆదర్శప్రాయం



కనకదాస విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న కురుబ సంఘం నాయకులు



యర్రగుంటలో కనకదాస చిత్రపటం ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్: భక్త కనకదాస జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కురుబ సంఘం అధ్యక్షుడు పరమేశ్వర అన్నారు. ఆదివారం మండలంలోని నేమకల్లులో కనకదాస జయంతి వేడుకలు నిర్వహించారు. కురుబ సంఘం నాయకుల ఆధ్వర్యంలో తెల్లవారుజామున గంగా జలాన్ని 101 కలశాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి కనకదాస విగ్రహానికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనకదాస జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం భక్తిగీతాలు ఆలపిస్తూ కనకదాస చిత్రపటాన్ని డ్రమ్స్, డీజీల నడుమ ఊరేగించారు.

కణేకల్లు: మండలంలోని యర్రగుంట, కణేకల్లులో ఆదివారం కనకదాస జయంతి వేడుకలను కురుబలు ఘనంగా నిర్వహించారు. యర్రగుంటలో జరిగిన వేడుకల్లో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి, వైఎస్సార్‌సీపీ నాయకురాలు వైజాగ్ రిబ్కా, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యండ్రకాయల వన్నూరప్ప, మాజీ సర్పంచు భీమప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు అశోక్, ఈరన్న, దొరప్ప పాల్గొన్నారు.

ఘనంగా సుగులమ్మదేవి విగ్రహ ప్రతిష్ట



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం(డి హీరేహాళ్): డి హీరేహాళ్ మండలంలోని హెచ్.సిద్దాపురం లో సుగులమ్మదేవి ఆలయం, అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన, కలశ స్థాపన, నాగుల శిల్పి, బొడ్డురాయి ఏర్పాటు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం వేకువ జాము నుంచే ఆలయం వద్ద ప్రత్యేక హోమాలు, అభిషేకాలు చేపట్టారు. ఎంపీపీ ఎం.పవిత్ర, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, సర్పంచ్ రుద్రేష్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వ విప్ దంపతులు కాపు రామచంద్రారెడ్డి, కాపు భారతి హాజరయ్యారు. దగ్గరుండి ప్రతిష్ఠాపన కార్యక్రమాలను పూర్తిచేయించారు. అనంతరం అమ్మవారి శిల్పి విశ్వనాథ్‌స్వామిజీని గ్రామస్తుల సమక్షంలో విప్ దంపతులు సన్మానించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణం, అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠకు తన వంతుగా రూ.4.01 లక్షలు అందించడం గర్వంగా ఉందన్నారు. ఇలా నియోజకవర్గం లో ఎన్నో ఆలయాలకు విరాళాలు అందించానని గుర్తుచేశారు. కార్యక్రమంలో సిద్దాపురం గ్రామస్తులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణ కోసమే కంటి వైద్య శిబిరాలు



ఆపరేషన్లకు ఎంపికైన వారితో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గంటౌన్: నియోజకవర్గంలోని పేద ప్రజలు కంటి సంబంధిత వ్యాధులతో బాధపడకుండా ఉండాలని, అంధత్వ నివారణే లక్ష్యంగా ఉచితంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి అన్నారు. ఆదివారం పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ప్రభుత్వ విప్, బ్రాహ్మణి సోషల్ వెల్ఫేర్, రూరల్ డెవలప్‌మెంట్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో శంకర కంటి ఆస్పత్రి (బెంగళూరు) సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శంకర కంటి ఆస్పత్రి వైద్యురాలు మోనాలి, మేనేజర్ శివప్రకాష్ ఆధ్వర్యంలో 117 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 66 మందిని కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపికచేశారు. శిబిరానికి విప్ కాపు దంపతులు హాజరై ఆపరేషన్లకు వెళ్లే రోగులకు సలహాలు, సూచనలిచ్చారు. ప్రాణం ఉన్నంత కాలం ప్రజా సేవ చేస్తామన్నారు. తొలివిడతలో ఆపరేషన్లకు ఎంపికైన వారిలో 40 మందిని ఆదివారం ప్రత్యేక బస్సులో శంకర ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసయాదవ్, కౌన్సిలర్ ఫక్రుద్దీన్, వార్డు ఇన్‌చార్జ్‌లు బషీర్ అహ్మద్, గోల్డ్ ఇస్మాయిల్, వంశీ, వలంటీర్లు సునీల్, వంశీ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి రుద్రాభిషేకం



మూలవిరాట్‌కు క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు



కల్యాణోత్సవానికి మాజీ ఎమ్మెల్యే విశ్వను ఆహ్వానిస్తున్న దృశ్యం

ఉరవకొండ: పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మూలవిరాట్‌కు 108 లీటర్ల పాలతో శత రుద్రాభిషేకం నిర్వహించారు. అర్చకుడు దివాకర్‌శర్మ ఆధ్వర్యంలో స్వామికి నవగ్రహ పరస్పర రుద్ర స్వాహాకారం, మహామంగళ హారతి కార్యక్రమాలు చేపట్టారు.

నేడు కల్యాణోత్సవం..

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాల్లో కీలకమైన స్వామి కల్యాణోత్సవ వేడుకలు సోమవారం నిర్వహిస్తామని ఈఓ అంగడాల కృష్ణయ్య, ధర్మకర్త మండలి చైర్మన్ ఎంసీ కరిబసి తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వేడుకల్లో పాల్గొనాలన్నారు. కాగా కల్యాణోత్సవానికి రావాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డిని ఆదివారం ఈఓ కృష్ణయ్య, ధర్మకర్తమండలి చైర్మన్ ఎంసీ కరిబసి, సభ్యులు బండారు వేమన్న, శంకరయ్య ఆహ్వానించారు. ఈ మేరకు వారు అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో విశ్వేశ్వరరెడ్డికి ఆహ్వానపత్రిక అందించారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పథకాల అమలు



తుంబిగనూరులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కణేకల్లు: 2024 ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే సంక్షేమ పథకాలన్నీ కొనసాగి ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని తుంబిగనూరు గ్రామంలో ఆదివారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఏర్పాటైన సభలో మాజీ ఎంపీపీ మాట్లాడారు. చంద్రబాబు పక్కా అవకాశవాదన్నారు. సీఎం పదవి కోసం ఆచరణసాధ్యం కానీ హామీలివ్వడం, ప్రజలను మోసం చేయడం ఆయనకు వెన్నతోపెట్టిన విద్యన్నారు. అలాంటి మోసగాడిని ఎవ్వరూ నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, సర్పంచు ఫణీంద్రగౌడ్, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, నాయకులు గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

శెట్టూరు: వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల్లో పదవులు ఇచ్చినందుకు మండలంలోని అండవిగొల్లపల్లిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి ఉషశ్రీచరణ్ చిత్రపటాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. అడవిగొల్లపల్లికి చెందిన మండల లింగయ్యను పార్టీ ఎస్సీ సెల్ విభాగం జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించగా గ్రామంలోని ఎస్సీలు, దళిత నాయకులతో కలసి మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ తిమ్మరాజమ్మ తదితరులు సీఎం, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అలాగే శెట్టూరులో క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా ఉపాధ్యాక్షుడి ఎన్నికైన మిద్దె సుధాకర్‌కు దళిత నాయకులు, క్రైస్తవులు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు పోస్ట్ రామకృష్ణ, టైలర్ వన్నూరుస్వామి, బాబురావు, గౌరయ్య, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్

కంబదూరు: మండల కేంద్రంలోని సీఆండ్‌బజీ మిషన్ చర్చిలో ఆదివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా కెతురారాణి హాజరై క్రీస్తు పుట్టుక గురించి భక్తులకు వివరించారు. పాపం నుంచి మనుషులను విముక్తి కలిగించడానికే క్రీస్తు జన్మించారన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ జేమ్స్, సంఘపెద్దలు పాల్గొన్నారు. అనంతరం సీఆండ్‌బజీ మిషన్ చర్చిలో ఇటీవల నిర్వహించిన బైబిల్ టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన వారికి పాస్టర్ జేమ్స్ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు దినకర్, జాన్‌శాస్త్రీ, ప్రభుదాసు, ఎస్.పాల్, విజయ్‌కుమార్, జకరయ్య, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



బోడిసానిపల్లిలో మాట్లాడుతున్న ఎస్‌ఐ నరేష్

వజ్రకరూరు: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ నరేష్ హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం మండలంలోని బోడిసాని పల్లి, బోడిసానిపల్లితండా తదితర గ్రామాల్లో ఎస్‌ఐ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ ప్రశాతంగా జీవించాలని సూచించారు. పిల్లలను బాగా చదివించుకుని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్న విషయాలకు క్షణికావేశానికి లోనై జీవితాలను పాడుచేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు పాల్గన్నారు.

పేలుడు వస్తువుల వేలం రేపు

గుమ్మఘట్ట: 92 రకాల పేలుడు వస్తువులను ఈ నెల 19న అనంతపురం సమీపంలోని కురుగుంట గ్రామంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ సునీత తెలిపారు. సీజ్ చేసిన పేలుడు వస్తువులను కోర్టు ఉత్తర్వుల మేరకు పోలీసుల సమక్షంలో వేలం నిర్వహిస్తారన్నారు. లైసెన్స్ ఉన్న వారు రూ.30 వేలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. మరిన్న వివరాలకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

శుభకార్యం

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పయ్యావుల సత్యన్న కుమార్తె పవిత్ర, లక్ష్మీనారాయణ వివాహ వేడుకకు ఆదివారం ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మండల కన్వీనర్ రామాంజనేయులు, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, వైస్ ఎంపీపీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి ఆర్‌వైఎస్‌ఎల్ క్రికెట్ టోర్నీ

బొమ్మనహాళ్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఈ నెల 21న రాయదుర్గం యూత్ స్పోర్ట్స్ లీగ్ (ఆర్‌వైఎస్‌ఎల్) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు ఆదివారం తెలిపారు. ముందుగా మండల స్థాయి పోటీలు నిర్వహించి, గెలుపుపొందిన క్రీడాకారులు నియోజకవర్గస్థాయిలో ఫైనల్ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 19లోపు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి జట్టు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. గోవిందవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. వివరాలకు చంద్రశేఖర్ (9494543284), తలారి రాజశేఖర్ (9618361818), సుధాకర్ (9052941180), పాటిల్ నాగరాజు (9494543010)ను సంప్రదించాలన్నారు.

గడ్డి విత్తనాలు సద్వినియోగం చేసుకోండి

కుందుర్పి: స్థానిక పశువైద్యశాలతో రైతులకు కావాల్సిన గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ వైద్యుడు ప్రసాద్ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కిలో గడ్డి విత్తనాలు రూ.22 ప్రకారం ఒక్కో రైతుకు 25 కిలోల వరకూ అందజేస్తామన్నారు. ఇప్పటికే 40 క్వింటాళ్ల గడ్డి విత్తనాలు రైతులకు అందించామన్నారు.

సర్వేతో భూ సమస్యలకు చెక్

కుందుర్పి: 'జగనన్న శాశ్వత భూ సర్వే' ద్వారా గ్రామాల్లో దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి జగనన్న ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, ఎంపీపీ కమలమ్మ అన్నారు. ఆదివారం మండలంలోని కెంచంపల్లిలో భూ సర్వే పూర్తయిన రైతులతో రెవెన్యూ అధికారులు నిర్వహించిన సమీక్షలో వారు మాట్లాడారు. భూసర్వే విధివిధానాలను వారు రైతులకు వివరించారు. డీటీ కుళ్లాయప్ప, సర్వేయర్ వీరాంజి, వీఆర్ఓ తమ్మప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక, కలప తరలిస్తే కేసులు

కుందుర్పి: అడవుల్లో ఉన్న ఇసుక, కలప అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కళ్యాణదుర్గం రేంజ్ ఆఫీసర్ రామ్‌సింగ్ హెచ్చరించారు. ఆదివారం ఆయన సిబ్బందితో కలసి జంబుగుంపల, కైరేవు, రమణేపల్లి గ్రామాల్లో అడవుల్లో ఇసుక తరలింపు, వేసవిలో అడవులకు నిప్పుపడకుండా చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. కర్ణాటక సరిహద్దున ఉన్న జంబుగుంపల అడవిలో కర్ణాటక వాసులు అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కేసులు పెడతామన్నారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ పరమేశ్వరప్ప, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

20న ద్విచక్ర వాహనాల వేలం

గుమ్మఘట్ట: వివిధ మద్యం కేసుల్లో పట్టుబడిన ఎనిమిది ద్విచక్ర వాహనాలను ఈ నెల 20న బహిరంగ వేలం వేయనున్నట్లు ఎస్‌ఐ సునీత ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సెబ్ పోలీసుల సమక్షంలో స్థానిక పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో వేలం నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు రూ.మూడు వేలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

ఘనంగా పెన్షనర్ల డే



సీనియర్ సిటిజన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం: స్థానిక పెన్షనర్ల భవనంలో ఆదివారం పెన్షనర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శివప్రసాద్, కార్యదర్శి తిప్పేస్వామి మాట్లాడారు. పెన్షనర్లకు రావాల్సిన వసతులను ప్రభుత్వం కల్పించాలని కోరారు. అనంతరం ఫర్ ది పీపుల్స్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డీఎస్ మూర్తి 25 మంది పెన్షనర్లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు పెన్షనర్లు సంఘం అభివృద్ధికి విరాళాలు ప్రకటించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మారెన్న, అంజినప్ప, నాగరాజు, ఫక్రుద్దీన్, వహాబ్‌ఖాన్, పాలనాయక్, డాక్టర్ రాయలు, ఎస్టీవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉరవకొండలో..



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యోగ సంఘం నేతలు

ఉరవకొండ: స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద ఉన్న విశ్రాంత ఉద్యోగ భవన్‌లో జాతీయ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు క్రిష్టప్ప అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఉరవకొండ సబ్ ట్రెజరీ ఆఫీసర్ నాగేంద్రబాబు, ఎస్‌బీఐ ఉరవకొండ బ్రాంచ్ మేనేజర్ రాజేష్ హాజరయ్యారు. సబ్ ట్రెజరీ ఆఫీసర్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు, ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ ఉరవకొండ విశ్రాంత ఉద్యోగుల యూనియన్ ఎంతో మందికి ఆదర్శంగా ఉందన్నారు. ఈ సందర్భంగా 70 సంవత్సరాలు పూర్తయిన విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఉరవకొండ విశ్రాంత ఉద్యోగుల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు వెంకటస్వామి, చెన్నారాయుడు, పోతప్ప, చౌడప్ప, కృష్ణమూర్తి, తమ్మన్న పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటి పరిధిలోని ముదిగల్లులో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆదివారం ముదిగల్లు గ్రామానికి చెందిన బీఎస్ఎన్ఎల్ డీఈ గోపాల్ రూ.55,000 విలువ చేసే గ్రానైట్‌ను విరాళంగా అందించారు. రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ అగ్రికల్చర్ కృష్ణమూర్తి, బీఎస్ఎన్ఎల్ అధికారులు, జీవీ కిశోర్, ఉమేష్ పాల్గొన్నారు.

ధర్నా విజయవంతం చేయండి

కళ్యాణదుర్గం రూరల్: ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఈ నెల 21న నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఆదివారం ఎమ్మార్పీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య కోరారు. పట్టణంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. జిల్లా కో కన్వీనర్ సాకే గురుమూర్తి, తాలూకా కన్వీనర్లు, ఐదు మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.